క్లుప్తంగా

రాములు మృతి తీరని లోటు

నారాయణపేట టౌన్: పట్టణ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి లింగం రాములు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగం రాములు ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీలో ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆయన మృతి వీహెచ్‌పీకి తీరని లోటు మిలిగిందన్నారు. అలాగే సక్షం సంస్థలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి రఘువేంద్రర్‌గౌడ్ గుర్తుకు చేసుకున్నారు.

లక్ష్మణ్‌కు ఘన నివాళి



నారాయణపేట టౌన్: ఉద్యోగ కార్మికుల, ప్రజల పక్షాన నిరంతరంగా పోరాడే సీఐటీయూ నాయకుడు లక్ష్మణ్ రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వెంకట్రామిరెడ్డి, బాల్‌రాం, వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. కోస్గి, మద్దూరు ప్రాంతాల్లో లక్ష్మణ్ కార్మికుల ఉద్యమాన్ని నిర్మించారని గుర్తుకు చేసుకున్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు కాశప్ప, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు రవి పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల్లో తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి



నారాయణపేట రూరల్: జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బార్డర్ చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని సీఐ రవిబాబు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు శుక్రవారం జలాల్‌పూర్, ఎక్లాస్‌పూర్, కాన్‌కుర్తి, సమస్తాపూర్ చెక్‌పోస్టులకు వెళ్లి వాహనాల తనిఖీని పరిశీలించారు. సీఐ రవిబాబు మాట్లాడుతూ.. మద్యం, డబ్బుతో పాటు వస్తువులు అక్రమంగా రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. బోగస్ ఓటర్లను తరలించే అవకాశం ఉండటంతో వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించిన తర్వాతనే వదిలిపెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు అవసరమైతే విచారణ చేపట్టాలన్నారు.

వీఓఏల నిరసన

మక్తల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన వీఓఏల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరింది. ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలయ్య, రాంరెడ్డి, కోశాధికారి జ్యోతి, చంద్రకళ, వెంకట్‌రాములు, బాలయ్య, రాంరెడ్డి, రాజు, రాము, సంతోష, రాధమ్మ, వెంకటేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కట్టమీద ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో శుక్రవారం గ్రామస్తులు ఘనంగా కట్టమీద ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా చెరువు కట్టపైకి తీసుకెళ్లి నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, దేవేందర్‌గౌడ్, కేశవులు, అంజిరెడ్డి, శ్రీనివాసులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

జైన మత గురువును దర్శించుకున్న భక్తులు



కృష్ణా: మండలంలోని కున్సిలో జైన మత గురువు విజయరాజ్ తిలక్ సురూజీని శుక్రవారం భక్తులు దర్శించుకున్నారు. జైన మత గురువులు పౌర్ణమికి ముందు రోజు ఆలయం నుంచి వెలుపలకు వచ్చి తిరిగి పౌర్ణమి రోజు ఆలయ ప్రవేశించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా భక్తులు గురువును దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. గురూజీ నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సూగప్ప , శివప్ప సాకార్, సోమశేఖర్‌గౌడ్, నల్లె నర్సప్ప, పిట్టల్ సిద్దప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా మహా రథోత్సవం



పరిమళాపురంలో..



పెద్దచింతకుంటలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని పరిమళాపురంలో వెలసిన రాఘవేంద్ర సహిత లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం మహా రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీనరసింహాస్వామి కల్యాణ మహోత్సవాన్ని జోషి రఘుప్రేమాచారి శాస్త్రబద్ధంగా నిర్వహించారు. భక్తులు భజన పాటలు ఆలపిస్తూ పల్లకీసేవ చేపట్టారు.

ఆంజనేయస్వామికి..

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో శుక్రవారం ఆంజనేయస్వామి రథోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గురు పౌర్ణమికి ఆంజనేయస్వామి నిర్వహించే జాతరలో భాగంగా విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులు గురువారం రాత్రి నుంచి అఖండ భజన కార్యక్రమాలను నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం కనులపండువగా నిర్వహించుకున్నారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో కొలువుదీరిన సత్యనారాయణ స్వామి ఆలయం కమిటీ అధ్వర్యంలో శుక్రవారం జాతర ఘనంగా ప్రారంభమైంది. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, క్షీరాభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి విశేషంగా స్వామివారి మూల విరాట్ విగ్రహాన్ని అలకరించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. సత్యనారాయణ స్వామివారి కల్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా జరిపించారు.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మిడ్జిల్‌లో ధాన్యంలోని తేమశాతం పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

మిడ్జిల్: రైతులు తాము పండించిన వరి ధాన్యం విక్రయంచే ముందు నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వర్ష సూచన ఉన్నందువలన రైతులు ధాన్యంపై టార్పాలిన్లు కప్పుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సిద్దార్థ, విస్తరణ అధికారి భగత్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన..

చిన్నచింతకుంట : రైతులు పండించిన వరి ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేస్తామని జిల్లా డీసీఓ సుధాకర్ అన్నారు. శుక్రవారం అప్పంపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు తూర్పు పట్టే యంత్రాలను వినియోగించాలన్నారు. ధాన్యం తాలు, తేమ లేకుండా తగు జాగ్రతలు వహించి నాణ్యతతో కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. జిల్లా సూపరింటెండెంట్ వాసన్న, తహసీల్దార్ బ్రహ్మం, ఆర్ఐ జమ్మిల్, అప్పంపల్లి సహకార సంఘం సీఈఓ గోవిందరాజు తదితరులు ఉన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మక్తల్: బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని రిటైర్డ్ ఎంఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడిగండ్లలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. నారాయణపేట జిల్లాలోని పార్టీని బలోపేతం చేసేందుకు బీఎస్పీలో చేరానన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. కార్యక్రమంలో నాయకులు అర్జున్‌రాజు, చంద్రయ్య, చంద్రశేఖర్, నరేందర్, పాలెం వెంకటయ్య, శ్రీనివాస్, పరుశరాం, బాల్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పౌర్ణమి వేడుకలు



మాత మాణికేశ్వరి నాగ సింహాసనాన్ని దర్శించుకున్న భక్తులు

నారాయణపేట టౌన్: పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని షిర్డీ సాయి హనుమాన్ మందిరంలో బాబాకు పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా మంగళ హారతి చేపట్టి భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం పల్లకీ సేవను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అలాగే పట్టణ శివారులోని పగిడిమార్రి రోడ్డులో వెలసిన మాత మాణికేశ్వరి ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మాత మాణికేశ్వరి పాదుక పూజలో భాగంగా పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పాలంకరణ, నాగ సింహాసనానికి ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్న మహా మంగళ హారతి చేయడంతో పాటు భక్తులకు అన్నదానం చేశారు.

బోరు మోటార్ అందజేత



మక్తల్: మండలం కొత్తగార్లపల్లిలో శుక్రవారం తాగు నీటి కోసం డ్రిల్లింగ్ చేశారు. దీంతో తాగునీరు పుష్కలంగా వచ్చాయి. ప్రజల సౌకర్యార్థం బోరుకు మోటార్‌ను వీజేఆర్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అందజేశారు. గ్రామస్తులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల తొలగింపు జాగ్రత్తగా చేపట్టాలి



శిక్షణ ఇస్తున్న తహసీల్దార్ దానయ్య

నారాయణపేట రూరల్: స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శుక్రవారం మండల బీఎల్ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ రాంచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరు జాబితాలో మృతిచెందిన, దీర్ఘకాలికంగా వలస వెళ్లిన, ఇతర చోట్లకు శాశ్వతంగా నివాసం మార్చుకున్న వారిని గుర్తించాలని సూచించారు. వాటికి సంబంధించి ఫాం 6, 7, 8లను పూర్తి చేసి సబ్మిట్ చేయాలన్నారు. ఓటరు పేరు తొలగించే సమయంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని, భవిష్యత్‌లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకే ఇంట్లో ఆరు కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వాటిని సైతం క్షుణంగా పరిశీలించాలని, దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. అనంతరం తొలగింపు ప్రక్రియ చేపట్టే విధానాన్ని తహసీల్దార్ దానయ్య అవగాహన కల్పించి, ఫామ్ 6, 7, 8 పూర్తి చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు.

ఘనంగా బుద్ధ జయంతి

మక్తల్: మండలంలోని గుడిగండ్లలో బుద్ధ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నారాయణపేట జిల్లా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి బుద్ధుడు చేసిన సేవలను కొనియాడారు. బుద్ధుడు సూచించిన మార్గం గొప్పదన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య, చంద్రాకాంత్, అశోక్, అంజి, రిషి, నాగమణి, శివ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇంకుడు గుంత

ఊట్కూర్: ఇంటింటికీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కాళప్ప కోరారు. మండలంలోని ఏర్గాట్‌పల్లిలో శుక్రవారం ఈజీఎస్ పథకంలో చేపట్టిన సాముహిక ఇంకుడు గుంతల పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, ఈసీ శ్రీనివాసులు, సంజప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి

మక్తల్: క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని సీఐ సీతయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపికలో భాగంగా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. రాష్ట్రం నుంచి దాదాపు 20 జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం, శ్రీనివాసులు, సత్యఅంజనేయులు, అనిల్, యాదయ్య, పవన్, విష్ణువర్ధన్, రూప, జగదీశ్, నవీన్‌కుమార్, రమేష్, శ్రీలత, అంజయ్య, శ్రీనివాసులు, సాయినాథ్, ఆలీ, రమేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నర్వలో శాకాహార ర్యాలీలో పాల్గొన్న ధ్యానులు

నర్వ: శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బుద్ధపౌర్ణమిని పురస్కరించుకొని పిరమిడ్ మాస్టర్ సంగం నర్సిములు నిర్మించిన నూతన నందీశ్వర పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సామూహిక ధ్యానం నిర్వహించారు. పురవీధుల గుండా శాఖాహార ర్యాలీ చేపట్టారు. శాకాహారం, ధ్యానం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో నర్వధ్యాన కేంద్రం అధ్యక్షుడు యాదవరెడ్డి, సభ్యులు సత్యనారాయణరెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, మన్యం, సురేష్, మహేష్‌గౌడ్, జయలక్ష్మి, పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

మక్తల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రసన్నరెడ్డి, అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మధు, రవికుమార్, మహేస్, రాజ్యలక్ష్మి, జ్యోతి, అనిత, భగత్‌సింగ్, నర్సిములు, సుమన్, బాలరాజు, కనకరాజు, కురుమూర్తి, శ్రావణి, శివయ్య, విష్ణు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వరం 'ఉపాధి'

మాగనూర్: గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉపాధి హామీ పథకం వరంగా మారిందని కొత్తపల్లి ఉప సర్పంచ్ అంజమ్మ అన్నారు. గ్రామంలో కాలువల పూడికతీత, ముళ్లపొదల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ పాకెట్లను పంపిణీ చేయాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మాగనూర్: మండల కేంద్రంలో వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మహోత్సవం కనులపండువగా సాగింది. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం తెల్లవారు జామున 5 గంటలకు స్వామివారి రథోత్సవం, సాయంత్రం 5 గంటలకు పాలఉట్లు కార్యక్రమం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు తెలిపారు.

అంబేడ్కర్, పూలే విగ్రహాల ఏర్పాటు

కృష్ణా: మండలంలోని హిందూపూర్‌లో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనారాయణ, అంబేడ్కర్ సంఘం నాయకుడు కోరి మారెప్పలు మాట్లాడుతూ బుద్ధ పౌర్ణమి రోజు విగ్రహాలు ఏర్పాటు చేయడం శుభ సూచికమన్నారు. యువకులు బుద్ధుడి చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో కార్తీక్, హన్మంతు, బస్వరాజ్, బుశప్ప, సుభాష్, అనిల్‌కుమార్, నర్సింహా, అసాది అశోక్, మహేంద్ర, విజయ్, అశోక్‌కుమార్, గణేష్, రాజేష్, అంజప్ప, నరేష్, హన్మంతు, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ఊట్కూర్: మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భార్గవ్ ఆధ్వర్యంలో కలశపూజ, నవగ్రహ పూజ, హోమం, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, జెడ్పీ మాజీ వెస్ చైర్మన్ గరిడి నింగిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వడ్డె శివప్ప, వడ్డె కృష్ణ, నర్సింహారాజుగౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ నిర్వహణపై సమీక్ష

నారాయణపేట రూరల్: గ్రామీణ స్థాయిలో క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం సీఎం కప్‌ను నిర్వహిస్తుందని ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయిలో సమీక్ష చేపట్టారు. కమిటీ సభ్యుల సమక్షంలో కొల్లంపల్లి జెడ్పీ స్కూల్ మైదానాన్ని ఎంపిక చేశారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ దానయ్య, ఎంపీడీఓ రాజు, ఎంఈఓ గోపాల్‌నాయక్, ఏఎస్ఐ ఆంజనేయులు, పీఈటీ రమణ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సేవలు మరువలేనివి

నారాయణపేట రూరల్: జిల్లా ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం ఆశా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ మనీష హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్య సమస్యలను దగ్గర నుంచి చూసి, వారికి సరైన సలహాలు అందిస్తూ వారు ఆరోగ్యంగా ఉండేందుకు సహకరిస్తున్న ఆశా వర్కర్ల సేవలు ఎంతో ముఖ్యమైనవన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సూపర్‌వైజర్ సబితారాణి, సిస్టర్లు శివశేషమ్మ, రామేశ్వరీ, పుష్ప, సరస్వతి, వైజయంతి మాల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


బసవేశ్వరస్వామి ప్రభోత్సవం

నారాయణపేట రూరల్: స్థానిక సరాఫ్‌బజార్‌లోని బసవేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బుస్సయ్యస్వామి నేతృత్వంలో మంజునాథ్, విశ్వనాథ్‌స్వాములు బసవేశ్వరుడు, వీరభద్రేశ్వరుడి మూల విరాట్‌లకు పంచామృతాభిషేకం, బిల్వార్చన, పుష్పాలంకరణ, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి వేళలో ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా మేళతాళాలతో, భక్తుల కోలాహలం మధ్య ఊరేగిస్తూ ప్రభోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు బస్సప్ప, వినోద్, రాజేష్, రవి, మణి, అప్పి, ఉదయ్‌కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

ఎంఈఓగా వెంకటయ్య

నర్వ/కృష్ణ/మాగనూరు: ఇటీవల ఎంఈఓ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద పదవి విరమణ చేశారు. దీంతో శుక్రవారం నర్వ, కృష్ణా మండలాల ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఎం.వెంకటయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నర్వలో పీఆర్‌టీయూ, కృష్ణా మండలంలో పీఆర్‌టీయూ నాయకులు ఎంఈఓకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మాగనూరులో పీఆర్‌టీయూ నాయకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి బొంబాయి శ్రీనివాసు, నర్సింహారెడ్డి, తిరుపతి, గాయత్రి, రమేష్, కృష్ణ, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవ వేడుకలు



ఊట్కూరు: మండలంలోని కొల్లూరు నర్సన్నతాత దేవాలయం, మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయాలలో రథోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఊట్కూరు శివారులోని లింగేశ్వరదేవాలయంలో నిర్వహించిన పల్లకీ సేవకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సర్పంచ్‌లు సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, విజయరాజు, గోపాల్‌రెడ్డి, తిరుపతి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోట మైసమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపన

మద్దూరు: మండలంలోని నిడ్జింతలో కోట మైసమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపనను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాలాపర్వత్ కిష్కింద క్షేత్ర పీఠాధిపతి దాసోహరత్న బ్రహ్మానంద మహారాజ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. మూడు రోజులుగా వేదపండితులు శివకుమార్ బృందం విగ్రహాలకు ధాన్య, జలభివాసం నిర్వహించి తెల్లవారుజామునా హోమం నిర్వహించారు. అనంతరం బ్రహ్మానంద మహారాజ్, విగ్రహాలను ఊరేగించి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, హన్మిరెడ్డి, సంజీవ్, నర్సింహా, వెంకటయ్య పాల్గొన్నారు.